ఆశపడి ఆన్లైన్‌లో పెట్టుపడి పెట్టకండి

నకిలీ ఉద్యోగ ప్రకటనలు చూసి మోసపోవద్దు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 12 (వాయిస్ టుడే): సోషల్ మీడియాలో నకిలీ ఉద్యోగల పేరుతో వచ్చే లింక్ లు మోసపురితమైనవి అలాంటి లిక్స్,ప్రకటనలు చూసి మోసపోవద్దని,అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్ లో పెట్టుపడి పెట్టడం లేదా ఎవరో చెప్పింది విని సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోవద్దని ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,లకు తక్షణమే కాల్ చేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.అదేవిధంగా మనకి సబంధిచిన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదు ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,నకిలీ లాటరీలు,నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్టు బాక్సులు,లోన్ యాప్ మొదలగు వంటి వాటిని చూసి ప్రజలు మోసపోవద్దని వీటి పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని,ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చు అని అన్నారు.జిల్లా పరిధిలో ఈ వారం రోజులు వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు,బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి వాట్సాప్ లో గుర్తు తెలియని నెంబర్ నుంచి ఒక

మెసేజ్ వచ్చింది.ఖాళీ సమయంలో పార్ట్ టైం జాబ్ ద్వారా మనీ ఎర్న్ చేసుకోవచ్చు అని చెప్పాడు బాధితుడు సరే అని చెప్పగా సైబర్ నేరస్థుడు టెలిగ్రామ్ యాప్ లింకు సెండ్ చేశారు. యూట్యూబ్ వీడియోస్ చూసి సబ్స్క్రైబ్ చేస్తే మీకు మనీ వస్తాయి అని నమ్మించాడు తర్వాత కొన్ని టాస్క్ ఉంటాయి వాటిలో పార్టిసిపేట్ చేస్తే మీకు ఇంకా ఎక్కువ మనీ వస్తది అని చెప్పి నమ్మించాడు. తరువాత చిన్నగా స్టాక్స్ ఇన్వెస్ట్మెంట్ స్టార్ట్ చేసి మనీ ఎక్కువ అయ్యేవరకు చూసి ఇంకా చేయాలి మధ్యలో స్టార్ట్ చేస్తే మనీ హోల్డ్ అవుతది మీరు చేసిన మనీ కూడా రాదు అని చెప్పి మొత్తం 7,75,000 మోసపోయాడు అని తెలిపారు.

సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితురాలికి గుర్తు తెలియని నెంబర్ నుంచి కాల్ వచ్చింది. తనకు ఇండియన్ పోస్ట్ సర్వీసెస్ నుంచి ఒక పార్సెల్ వచ్చిందని అది హెూల్డ్లో ఉందని 5/- ట్రాన్స్ఫర్ చేస్తే పార్సిల్ వస్తుందని నమ్మించాడు. తర్వాత ఓటిపి చెప్పగానే తన అకౌంట్లో నుంచి 43,974/- నష్టపోయారు.

సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు మీ షో అప్ కస్టమర్ కేర్ నెంబర్ ని గూగుల్ లో సెర్చ్ చేసి ఆ నెంబర్ కి కాల్ చేశాడు అది సైబర్ నేరస్తునికి కలిసింది. నేరస్థుడు చెప్పిన ఇన్స్ట్రక్షన్స్ కి ఫాలో అయ్యాడు బాధితుడు. సైబర్ మోసగాడు చెప్పిన విధంగా ఎనీ డెస్క్ యాప్ డౌన్లోడ్ చేసి బ్యాంకు డీటెయిల్స్ అండ్ క్రెడియన్షియల్స్ చెప్పడం ద్వారా బాధితుడు 8000/- నష్టపోయాడు, వీ ం క ్ ం లాటరి,లోన్ వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ఆశపడకండి, అనుమానించండి.వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యండి. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లిఫ్ట్ చెయ్యకండి, చేస్తే వాళ్ళు నగ్నంగా ఉండి, మీకు చేసిన వీడియో కాల్ రికార్డు చేసి,మిమ్మల్ని బెదిరించి డబ్బులు లాగేస్తారు.వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్రకటనలను నమ్మకండి. తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.

కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలి

ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ,మహిళా జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్

కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 12 (వాయిస్ టుడే) కామారెడ్డి ఎడ్యుకేషన్ హబ్ మారుస్తామని కెసిఆర్ స్వయంగా చెప్పడం జరిగిందని వేటనే ఆ మాట నిలబెట్టుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే కామారెడ్డి జిల్లాకు నూతన విద్యాసంస్థలు వస్తాయని కలలు కన్నా ప్రజలకు నిరాశ మిగిలిందన్నారు. కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత కూడా కామారెడ్డి కి ఇలాంటి విద్యా సంస్థలు రాకపోవడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్ కామారెడ్డి ని ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తామని మాట ఇచ్చి 5 ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఒక్క విద్యా సంస్థను కూడా ఏర్పాటు చేయలేదు. పేరుకు మాత్రమే జిల్లా ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, మహిళ జూనియర్, డిగ్రీ, ఐటిఐ తదితర కళాశాలలు లేకపోవడం జిల్లాకే అవమానకరం. జిల్లాలో నూతన విద్యా సంస్థలు తేవాలని స్థానిక ఎమ్మెల్యేను పలుమార్లు కలిసిన వినతి పత్రం ఇచ్చిన స్పందించకపోవడం దౌర్భాగ్యం. నాగిరెడ్డిపేట్, రాజంపేట మండలాలకు జూనియర్ కళాశాలలో మంజూరైన ఇప్పటివరకు ప్రారంభించడం గాని భవనాలను నిర్మించడం గాని జరగలేదు. ఈ ప్రభుత్వానికి విద్యార్థులపై ఎంత కపట ప్రేమ ఉందో అర్థం అవుతుంది. ఎల్లారెడ్డిలో మూసివేసిన బీసీ బాలికల ఆస్తులను వెంటనే తెరవాలని, దోమకొండలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, బీసీ,ఎస్సీ బాలికల హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని, పెండింగ్లో ఉన్న 5000 కోట్ల స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని, గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేటీఆర్ కామారెడ్డి జిల్లాకు రాకముందే కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్ గా ప్రకటించి నూతన కళాశాలలను మంజూరు చేయాలని హెచ్చరించారు. లేనిపక్షంలో కే టి ఆర్ పర్యటనను అడ్డుకుంటామని భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా కమిటీగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవితేజా, జిల్లా అధ్యక్షులు నరేష్,ప్రధాన కార్యదర్శి యశ్వంత్, ఉపాధ్యక్షులు ఆర్బాస్ ఖాన్,జిల్లా నాయకులు శివ, భాను తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ మండల కేంద్రంలో మౌన దీక్ష

- గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలి

కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 12 (వాయిస్ టుడే): గ్రూప్ 2పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద మౌన దీక్ష కు పూనుకున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం ఇంటి చుట్టూ భారీగా పోలీస్ లు మోహరించి గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా %జీ% పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ డా:నిజ్జన రమేష్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంగా ఉద్యోగాల నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి శాస్త్రీయ ప్రమాణాలు లేకుండా వెంట వెంటనే నోటిఫికేషన్లు వేశారని, నోటిఫికేషన్లు వేసి యువత ఆగ్రహం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న దాంట్లో బాగాగంగానే గ్రూప్-2 పరీక్షను నిర్వహిస్తున్నారని ఆశాస్త్రియమైన ఈ పరీక్షా నిర్వహణను వ్యతిరేకిస్తూ గ్రూప్ 2 అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ జన సమితి పార్టీ మద్దతునిస్తుంది తెలిపారు. అరెస్ట్ చేసిన వారందరిని విడుదల చేసి పరీక్షలు వాయిదా వేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారని నిరుద్యోగులను ఉపాధి అవకాశాలు చూపకుండా గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెట్టి జీవితాలను ఆగం చేస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులపై ప్రేమ ఉంటే గ్రూప్2 పరీక్ష ను వాయిదా వేయాలని లేకపోతే రాబోయే ఎన్నికల్లో KCR ప్రభుత్వంకు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ జన సమితి ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ డా: నిజ్జన రమేష్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్ర బంద్ కూడా పిలుపునివ్వడానికి సిద్ధమవుతుందని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ రోజు TJS పార్టీ కార్యాలయంలో లింగంపేట్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ కోదండరామ్ నిర్బంధంను నిరసిస్తూ గ్రూప్2 పరీక్ష ను వాయిదా వేయాలని TJS పార్టీ కార్యాలయంలో నల్ల రిబ్బన్ కట్టుకొని మౌన దీక్ష ను చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో TJS పార్టీ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షులు పూల్ సింగ్ నాయక్, జిల్లా యువజన సంగం అధ్యక్షులు చాకలి కుమార్, మండల నాయకులు రతన్ నాయక్, శంకర్ నాయక్ లు పాల్గొన్నారు.

భారత దేశ స్వాతంత్ర్యంకై ఆవిర్భవించిన సంఘం ఎఐఎస్ఎఫ్

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బోయిని అశోక్

ఘనంగా ఎఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి జంక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు

ఘనంగా 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ ఆగష్టు 12(వాయిస్ టుడే)భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్రోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతోమంది యువకిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలను మరియు మీడియాను చూసి రాష్ట్ర ప్రభుత్వం జంక్కుతుందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలను, మీడియా అనుమతించవద్దని విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం ఆదేశాలు ఇప్పించడం జరిగిందని, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బోయిని అశోక్ అన్నారు.

శనివారం కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణపతాకాన్ని ఎగురవేసారు.

ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 87 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, దేశ

స్వాతంత్ర, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన జాతీయ విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ ఒక్కటేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపువెంకటేష్, మచ్చ రమేష్ ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కేశబోయిని రాము, మామిడిపల్లి హేమంత్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నునావత్ శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ వినయ్, సాయి బోయిని విష్ణు ,రాకేష్, రాజేష్ ,సురేష్, మహేశ్,తదితరులు పాల్గొన్నారు



కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు

వేములవాడ, ఆగస్టు 12 (వాయిస్ టుడే): దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సిపి దంపతులకు నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు.ఆలయ పర్యవేక్షకులు బి.తిరుపతి రావు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేసినారు,వీరి వెంట స్థానిక డిఎస్పీ నాగేంద్ర చారి ,సిఐ కరుణాకర్ ఉన్నారు.

అర్హులకు బీసీ బంధ్ ఇవ్వాలి

దిష్టి బొమ్మ దహనం చేసిన భాజపా

రాయికల్:(వాయిస్ టుడే): రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీసీ బందు అమలులో బీసీ లకు అన్యాయం చేసి అర్హులు అయిన వారికి పూర్తిగా అమలు చెయ్యాలని బీసీ బంధు ,బీసీ కార్పొరేషన్ పేరుతో ఎమ్మెల్యే కను సన్నాల్లో ఇచ్చినట్లు కనబడుతోంది వెంటానే ధరఖాస్తు చేసుకున్న వృత్తులపై ఆధార పడ్డ ప్రతి బీసీ కి ఇవ్వాలని కొందరికి ఎన్నికల ప్రచారం కోసం వాడుకుంటున్నారని ప్రతి పక్ష కౌన్సిలర్ లకు సమాచారం ఇవ్వకుండా బీసీ బంధు చెక్కుల పంపిణీ చేనందు కు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చెసినట్లు భాజపా పట్టణ అధ్యక్షులు కల్లేడ ధర్మపురి. అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కునారపు భుమేష్.దళిత మోర్చ అధ్యక్షుడు బన్న సంజీవ్ బిజేవైఎం అధ్యక్షుడు రాజనాల మధు మండల దళిత మోర్చ అధ్యక్షుడు చెలిమెల లోకేష్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సింగని సతీష్.సీనియర్ నాయకులు మచ్చ నారాయణ కార్యదర్శి సామళ్ళ సతీష్ అల్లే నర్సయ్య బూత్ అధ్యక్షులు రామకృష్ణ శంకర్ భిమలింగం రవి ఎల్లా గౌడ్ నాయకులు నరేష్ శంకర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తూ యువతకు ఆదర్శనంగా నిలుస్తున్న వడ్ల సురేష్

జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్

కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 12 (వాయిస్ టుడే) కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నరసయ్య అనే పేషెంట్ కు అత్యవసరంగా బి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించగ కాంగ్రెస్ యూత్ లీడర్ వడ్ల సురేష్ సహకారంతో అర్ధరాత్రి సహితం వారికి కావాల్సిన ఒక బి - రక్తం సకాలంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు మాట్లాడుతూ. రక్తం ఇవ్వడం అంటే ఎదుటి వారికి పునర్జన్మ నివ్వడమే. మన రక్తదాతల సేవ సమితి తెలంగాణ రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా ను మొదటి స్థానంలో ఉంచింది అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడుతున్నాము అన్నారు. ఎక్కడ దొరకని బ్లడ్ గ్రూపులు మన కామారెడ్డి లో ఉన్నాయి అని చెప్పుకోవడానికి మనం గొప్పగా చెప్పుకోవాలన్నారు . సేవా సమితి నిర్వాహకులు ఫోన్ చేయగానే స్వచ్ఛందంగా వచ్చి రక్తం ఇస్తున్న ప్రతి రక్తదాతకు జిల్లా రక్తధాతల సేవా సమితి తరుపున బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా రక్తదాతల సేవా సమితి కి రక్తదాతల అందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు. ప్రతి ఒక్కరం రక్తదానం చేద్దాం అందరితో చేయిద్దాం మనకు సాధ్యమైనంతవరకు ప్రతిప్రాణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. ఇపుడున్న పరిస్థితుల్లో సకాలంలో రక్తం దొరక్క ఎంతో మంది మనుషులు ప్రాణాలు విడుస్తున్నారు. రోడ్డు ప్రమాదలు, అనారోగ్య సమస్యలు, ఆపరేషన్లు, గర్భిణులకు అత్యవసరమైన సమయంలో రక్తం కావాల్సినప్పుడు ప్రతిఒక్కరు దయచేసి స్పందించి రక్తధానం చేసి ఎదుటివారి ప్రాణాలను కాపాడగలరని మన కామారెడ్డి బ్లడ్ గ్రూపుల్లో ఉన్న ప్రతిఒక్కరికి చేతులెత్తి నమస్కరించి వేడుకుంటున్నాము అని పేర్కొన్నారు. ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాధాభివంధనం చేస్తుంది. ఈ సందర్భంగా రక్తదాతను సేవాసమితి నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేషెంట్ కుటుంబ సభ్యులు, కె బి ఎస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు జీవన్, సంపత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తూ తూ మంత్రంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు

కామారెడ్డి / జుక్కల్, ఆగస్టు 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం లోని మద్నూర్ మండలం స్టేట్ లీడర్ బాలు యాదవ్ మరియు సిద్దు పటేల్ పట్లడుతు మద్నూర్ లో నూతనంగా వచ్చిన డిగ్రీ కళాశాల కోసం గ్రామం లో పిల్లలకు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ కొరకు అహరనిషలు శ్రమిస్తున్నారు. అదే విధంగా వారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మరియు బీఆర్ఎస్ కార్యకర్తల పైన మండి పడుతూ ఎమ్మెల్లే హన్మంత్ షిండే కి జుక్కల్ నియోజకవర్గం పై, అలాగే మద్నూర్ మండలం పై చిత్త శుద్ధి ఉంటే మే నెలలోనే మద్నూరులో కళాశాల ఏర్పాటు చేసేవారు కానీ అడ్మిషన్ ల ప్రక్రియ పూర్తయ్యాక మోతేబరి కోసం తూతూ మంత్రంగా కళాశాల ఏర్పాటు చేశారు. కళాశాల ప్రారంభ కార్యక్రమంలో చాలా గొప్పలు మాట్లాడిన లీడర్ లు అడ్మిషన్ లు గొప్పగా చేయించడం లేదు ,మద్నూర్ బీఆర్ఎస్ లీడర్స్ మోత్యబరి గా బ్యానర్ లు పెడతారు, స్టేజి ఎక్కి మోతేబరి మాటలు మాట్లాడుతారు కానీ వచ్చిన డిగ్రీ కళాశాలను ఎలా బతికిద్దాం అన్నా జ్ఞానం ఉండదు .ఈ సంవత్సరం కనీసం ఒక 100 అడ్మిషన్స్ లు చేయండి మీ చిత్త శుద్ధిని నిరూపించుకొండి, కనీసం సమాజంలో ఇజ్జత్ అన్న ఉంటది. అదే విధంగా ఎవరైనా ఇంటర్ చేసి కలిగా ఉన్న వారు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ చేసుకోవాలని కోరుతున్నారు.